పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా

# 'వద్దిరాజు' మరోసారి ఎన్నిక

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ డిప్యూటీ సెకెరట్రి సుజయ్ కుమార్ శుక్రవారం నియామాక ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 31 మంది సభ్యులు గల ఈ కమిటీలో లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రతి రెండేళ్లకోసారి నియామాకం అయ్యే ఈ కమిటీకి రవిచంద్ర వరుసగా మూడోసారి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ దఫా పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీకి చైర్మన్ గా లోక్ సభ ఎంపీ సునీల్ దత్తాత్రేయ తట్కరే కొత్తగా ఎన్నికయ్యారు.



# భట్టి అంటేనే అభివృద్ధి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



చింతకాని మండల పరిధిలోని రామకృష్ణాపురంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క శుక్రవారం రాత్రి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం సభలో...మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో ని ప్రజలకు రుణపడి ఉంటామని తెలిపారు. ఓటు వేసి భట్టి విక్రమార్కను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖమంత్రి చేశారు అంటే మీ అందరి మద్దతు తో మీ అందరి కోసం పని చేసే అవకాశం లభించింది అని అన్నారు అభివృద్ధి అంటే భట్టి విక్రమార్క-భట్టి విక్రమార్క అంటే అభివృద్ధి అని తెలిపారు.మండలంలోవచ్చే ఎన్నికల్లో కొత్త,పాత నాయకులు అంటూ ఏమీ లేకుండా అందరూ కలిసి పని చేయాలని అందరి గెలుపు కోసం కృషి చేయాలి అని కోరారు మీ మండలంలో,గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించాలని కోరారు. మీ గ్రామంలో అభివృద్ధి కి కలిసి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రామ కృష్ణ పురం గ్రామంలో అరవై కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి మల్లు నందిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో.. మండల కాంగ్రెస్ నాయకులు, జోన్ ఇన్చార్జులు, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వీసు రోడ్డు

# ఏర్పాటు చేయండి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నుండి దేవరపల్లి వెళుతున్న గ్రీన్ఫీల్డ్ హైవే విషయంలో రైతులు పడుతున్న సమస్యలను బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపనేని రామచంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే వలన రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ సందర్భంగా వివరించారు. సత్తుపల్లి ఎగ్జిట్ వరకు సాగుతున్న ఈ హైవే నిర్మాణం భూములను రెండు ముక్కలుగా విభజించిందని, పొలాలకు వెళ్లే దారులు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ధాన్యం రవాణా వాహనాలకు దారి లేకపోవడంతో సాగు పనులు స్తంభించిపోతున్నాయని, చెరువులు-%వాగులు కాలువల క్రింద ఉన్న భూములకు చేరుకోవడమే కష్టసాధ్యమైందని నెల్లూరి వివరించారు. నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఉన్న ఈ భూములు నీటిపారుదల ఆధారంగానే పంటలు పండిస్తాయని, కానీ సర్వీసు రోడ్లు లేకపోవడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగించడం కష్టమైందని చెప్పారు. హైవే కోసం రైతులు వ్యతిరేకం కాదని, కానీ వారి జీవనాధారాన్ని కాపాడే విధంగా వెంటనే ఇరువైపులా సర్వీసు రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లారు. సర్వీస్ రోడ్ నిర్మాణ విషయంలో జాతీయ నేతల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వినతి పత్రాన్ని కేంద్ర రహదారులు, రవాణా హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి లకు వినతి పత్రం పంపినారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బిజెపి నాయకులు బండారు నరేష్, యార్లగడ్డ రాఘవ రావు తదితరులు ఉన్నారు.



## తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ నియమితులయ్యారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన జాగృతి రాష్ట్ర కమిటిని, జిల్లా కమిటీలు అనుబంధ కమిటీలను శుక్రవారం ప్రకటించారు. గతంలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పలు సేవా కార్యక్రమాలలో గట్టు కరుణ చురుకుగా పాల్గొని జాగృతి బలోపేతానికి కృషి చేశారు. అందుకే కరుణ కు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతున్న కవిత...కరుణ చేసిన కృషిని గుర్తించి బీసీ బిడ్డనైన ఆమెకు జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పదవిని ఇచ్చిన కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు.. జాగృతి బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు గట్టు కరుణకు జి.సుందర్, డాక్టర్ యం యస్ చిన్ని, వసంత్, యం స్వరూపరాణి, అరుణ శ్రీ, ఆశా జ్యోతితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఫలించిన

# మాజీ ఎంపీ నామ కృషి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఎట్టకేలకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కృషి ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కావడంతో ఎంతోకాలంగా కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు కోసం మాజీ ఎంపీ నామా చేసిన పోరాటానికి ఫలితం దక్కినట్టు అయింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలకు అభివృద్ధి ప్రాధాన్యం ఇస్తూ, కేంద్రీయ విద్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నిరంతర కృషి చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రం విభజన అనంతరం జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత, విద్యా రంగ అభివృద్ధికి కీలకంగా మారిన కేంద్రీయ విద్యాలయాల మంజూరులో నామ పాత్ర విశేషమైందనే చెప్పాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ఎంపీగా గెలిచిన నామ తన నియోజకవర్గానికి, రాష్ట్రానికి అనేక కేంద్ర పథకాలను తీసుకురావడంలో కృషి చేశారు. మొదటి సారి ఎంపీగా గెలిచినప్పటి నుంచే కేవీ బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమస్యలు, విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కోసం ఆయన నిరంతర పోరాటం కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, కొత్త జిల్లాలు వచ్చిన నేపథ్యంలో 17వ లోక్‌సభలో అనేక సార్లు పార్లమెంట్ లో రాష్ట్రనికి రావాల్సిన పలు కీలకమైన ప్రాజెక్టులపై ప్రశ్నలు అడగటంతో పాటు, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రికి లేఖలు రాసి విజ్ఞప్తులు చేసి సమస్యను ఢిల్లీ దాకా తీసుకెళ్లారు. దీర్ఘకాలిక కృషి ఫలితంగా కేంద్రం ఇటీవల నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలను తెలంగాణకు మంజూరు చేసింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కింద, ములుగు జిల్లా కేంద్రం లో వనపర్తి జిల్లా %-% నాగవరం శివార్ లో, జగిత్యాల జిల్లా చెల్గల్ లో నూతనంగా కేవీ లు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేవీ లు 35, కొత్తగా మంజూరైనవి 4తో వాటి సంఖ్య 39 కు చేరనున్నవి. దేశవ్యాప్తంగా 57 కొత్త కేవీ లు మంజూరైతే అందులో 20 ఇప్పటివరకు కేవీ లేని జిల్లాలుకు, 14 ఆశావహ జిల్లాలు, 4 ఎల్‌డబ్ల్యూఈ జిల్లాలు, 5 ఈశాన్య రాష్ట్రాలు/పర్వత ప్రాంతాలు వున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేవీ మంజూరు కావడం ప్రత్యేక ప్రాధాన్యం కలిగింది. ఇది వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యత స్థాయి పెంచడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రక్షణ మరియు పారామిలటరీ దళాల సిబ్బంది, హెవీ వాటర్ ప్లాంట్, ఎన్ఎండీసీ, సింగరేణి బొగ్గు గనుల కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే అవకాశం కల్పిస్తుంది. నామ కృషితో ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం కూడా స్థాపించబడింది. ఇది స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. విద్యా రంగానికి మాత్రమే కాకుండా ఖమ్మం జిల్లాకు శాశ్వత అభివృద్ధి తీసుకురావడంలో నామ పాత్ర విశేషమైంది. ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, ప్రజల సమస్యలపై లోతుగా ఆలోచించి, కేంద్ర స్థాయిలో ఫలితాలను సాధించే విజన్ ఉన్న నాయకుడుగా నామ నిలుస్తున్నారు అనటలో సందేహం లేదు. నామ కృషి ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం తో పాటు రాష్ట్రం లో మరో మూడు కేంద్రీయ విద్యాలయాల మంజూరుపై ప్రజలు, విద్యావంతులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

